క్లుప్తంగా

క్యాంపస్ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించండి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లోని బాలుర, బాలికల హాస్టల్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం తెయూ పరిపాలనా భవనం వద్ద వారు మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. తెయూ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కొమిరె శ్రీశైలం మాట్లాడుతూ.. హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని, అధికారులు సందర్శించాలని అనేక సార్లు విన్నవించినా పాలనా యంత్రాంగం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతున్నా వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. క్యాంపస్ హెల్త్ సెంటర్‌లో కనీసం ట్యాబ్లెట్లు లేని దుస్థితి ఉందని, అవసరానికి మించి సిబ్బందిని నియమించారని ఆరోపించారు. వర్సిటీ రోడ్డు గుంతలమయంగా మారిందన్నారు. వెంటనే వర్సిటీ సమస్యలు పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తెయూ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు ఆదిత్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ చైర్మన్ పర్యటన



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం పర్యటించారు.పాల్దా గ్రామంలో ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆర్టీసీ చైర్మన్‌కు పలు వినతులు ఇచ్చారు. అనంతరం ఆర్టీసీ చైర్మన్,ఆకుల కొండూర్ గ్రామంలో ఓ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు.

రాగి జావ పంపిణీ



సిరికొండ: తాళ్లరామడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావను సర్పంచ్ ఇజాప లక్ష్మీనర్సయ్య గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వేసవి నేపథ్యంలో విద్యార్థులకు దాహం తీర్చడం కోసం రాగి జావ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎస్ఎంసీ చైర్మన్ సుమలత, హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు వినోద్, జ్యోతి పాల్గొన్నారు.

రవన్న వర్ధంతి



ఖలీల్‌వాడి/సిరికొండ: సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన రాయల సుభాష్ చంద్రబోస్(కామ్రేడ్ రవన్న) 7వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంతో పాటు సిరికొండ మండలం గడ్కోల్‌లో ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ రవన్న జీవితం కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం పోరాడుదామని నేతలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పలువురు నేతలు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

బాల్కొండ: బాలలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని మెండోరా ఎంపీపీ సుకన్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలల పరిరక్షణ కమిటీ ప్రాధాన్యత గురించి వివరించారు. బాలల హక్కులను కాపాడాలన్నారు. బాలల అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. సీడీపీవో భార్గవి, ఎంపీడీవో శ్రీనివాస్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక జిల్లా.. ప్రజల ఆకాంక్ష

బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు కావాలని ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అని న్యాయవాదులు అన్నారు. అధికార పక్ష ప్రజాప్రతినిధులు ప్రజల ఆకాంక్షను గుర్తించాలని పేర్కొన్నారు. ప్రత్యేక జిల్లా ప్రకటించాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 81వ రోజుకు చేరాయి. దీక్షలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగారెడ్డి, పలువురు న్యాయవాద గుమస్తాలు కూర్చున్నారు.

ఫుట్‌పాత్‌ల పైనే దుకాణాలు

- పాదచారులకు తప్పని తిప్పలు
- రోడ్లపైనే పండ్ల వ్యాపారాలు
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు



పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఫుట్‌పాత్, రోడ్లపై వెలసిన దుకాణాలు

ఖలీల్‌వాడి: నగరంలో వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా పాదచారుల కోసం ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేశారు. కానీ నేడు చాలా చోట్ల ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారులు నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విషయమై నగర మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరంలోని కమర్షియల్ టాక్స్ కార్యాలయం వద్ద ఉన్న ఫుట్‌పాత్‌ను ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇవేకాకుండా చాలా చోట్ల ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దందా సాగిస్తున్నా అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఖలీల్‌వాడి ప్రాంతంలో వన్‌వేను పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ వన్‌వే పైనే చాలా చోట్ల తోపుడు బండ్లను పెట్టుకొని అమ్మకాలు సాగించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది.

ట్రాఫిక్‌ను నియంత్రించాలి..

నగరంలో ప్రధాన ప్రాంతంలో రోడ్లపైనే తోపుడు బండ్లను ఉంచడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇక్కడ ఏసీపీ, సీఐ, నలుగురు ఎస్సైలు, 36 మంది సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది ఉన్నా ట్రాఫిక్‌ను నియంత్రించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులకు చలాన్లపై ఉన్న శ్రద్ధ ట్రాఫిక్ నియంత్రణపై లేదని స్థానికులు అంటున్నారు.

నగరం ఇరుకుగా మారింది



ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఫుట్‌పాత్‌ల ఆక్రమణతో నగరం చాలా ఇరుకుగా మా రింది. రోడ్లపై తోపుడు బండ్లను తొలిగిస్తే ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఉండవు. పశువులను రోడ్లపై వదిలేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలి.

– శ్రీధర్, నిజామాబాద్ నగరవాసి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నగర మేయర్‌ను సన్మానిస్తున్న మహిళలు



జీఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నగర మేయర్ నీతూకిరణ్ అన్నారు. ముబారక్‌నగర్ సాయి టవర్స్‌లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మేయర్ నీతూ కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. అనంతరం మహిళా ప్రతినిధులు పలు సమస్యలను మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. సాయి టవర్స్‌కు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే విధంగా చొరవ చూపాలని కోరారు. మేయర్ సానుకూలంగా స్పందించారు. అంతకు ముందు చిన్నారుల ఆట పాటలు అలరించాయి. అనంతరం మేయర్‌ను సన్మానించారు.

జీఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో సత్కారం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని మున్నూరుకాపు కల్యాణ మండపంలో జీఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు హాజరై పలువురు మహిళలను సత్కరించారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు నరేష్ బాబు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా టౌన్–2, టౌన్–3 పరిధిలో కరెంట్ కోత విధిస్తున్నట్లు ఏడీఈలు తోట రాజశేఖర్, వీరేశంలు గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 7.30గంటల నుంచి 10.30గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఓల్డ్ ఫారెస్ట్ ఆఫీసు వెనుకభాగం, బాపూజీవచనాలయం, దేవి రోడ్డు చౌరస్తా, జవహర్‌రోడ్, గాంధీచౌక్, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, నెహ్రూపార్కు, ధర్మకాంట, కసబ్‌గల్లీ, హెడ్‌పోస్టు ఆఫీస్, న్యూ ఎన్జీవోస్‌కాలనీ, సిండికేట్ బ్యాంక్, రైతుబజార్, గౌతమ్‌నగర్, జన్మభూమి రోడ్డు, సుభాష్‌నగర్, కంఠేశ్వర్, చంద్రశేఖర్‌కాలనీ, ఉమెన్‌కాలేజ్, విద్యుత్‌నగర్, ఓల్డ్‌హౌసింగ్ బోర్డు, పూలాంగ్, ఆర్యనగర్, శ్రీనగర్, వినాయకనగర్, 100 ఫీట్ల రోడ్, షిరిడిసాయినగర్, షిరిడిసాయికృపనగర్, గూడెం, భవానినగర్, ఓల్డ్‌హౌసింగ్ బోర్డు కాలనీ, బ్యాంక్‌కాలనీ, మాధవనగర్, పాంగ్రా, నాగారం, రేణుకనగర్, సాయినగర్ రోడ్‌నంబర్–4, ఇందిరపురకాలనీ, శ్రీరామనగర్ ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

సంపూర్ణ అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవన్న



పాల్గొన్న కళాశాల విద్యార్థులు

నిజామాబాద్‌నాగారం: కెరీర్‌పై యువతి, యువకులు సంపూర్ణ అవగాహనతో ముందుకు వెళ్లాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గిరిరాజ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ తుంటి దేవన్న పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఎస్వీ డిగ్రీ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రాచయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యువతకు అందిస్తున్న పథకాలు, ఉచితంగా అందిస్తున్న వివిధ కోర్సులను సవివరంగా తెలిపారు. డిచ్‌పల్లిలోని స్టేట్ బ్యాంక్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ సెంటర్ ఉచితంగా అందిస్తున్న 3 నెలల షార్ట్ టర్మ్ కోర్సుల గురించి తెలిపారు. జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్ మాట్లాడుతూ.. నెహ్రూ యువ కేంద్రం యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రిన్సిపాల్ అంబోజి హరిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

కిడ్నీల విషయంలో అశ్రద్ధ వద్దు



నిజామాబాద్ సిటీ: లక్షలాది మంది ప్రజలు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని, వాటిపై అశ్రద్ధ చూపవద్దని కిడ్నీ వ్యాధి నిపుణుడు డాక్టర్ మొహసీన్ తెలిపారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆసుపత్రిలో రోగులు, బంధువులకు, ప్రజలకు కిడ్నీ పనితీరు – జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. అధిక రక్తపోటు, డయాబెటిస్, స్థూలకాయం, మూత్రపిండాల వ్యాధికి కారణమన్నారు. వరల్డ్ కిడ్నీ డే అనేది వార్షిక గ్లోబల్ కార్యక్రమమని ఇది ప్రతి సంవత్సరం మార్చి 9న నిర్వహిస్తారన్నారు. ఇది మూత్రపిండాల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం, కిడ్నీ వ్యాధి వ్యాప్తిని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం, బరువును నియంత్రించటం, సమతుల్య ఆహారం, ధూమపానం వదిలేయటం తదితర క్రియల ద్వారా కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చన్నారు. వైద్యులు దత్తురాజ్, సందీప్, యజ్ఞ, ఆసుపత్రి మేనేజ్‌మెంట్ స్వామి శ్రీనివాస్ శర్మ, వినయ్ పాల్గొన్నారు.

రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్‌కు ఘన స్వాగతం



పులాంగ్ చౌరస్తా వద్ద అన్సారీని గజమాలతో సత్కరిస్తున్న నేతలు



ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద శుభాకాంక్షలు తెలుపుతున్న మైనారిటీలు

నిజామాబాద్‌నాగారం: ఉద్యమ నాయకుడు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ జిల్లాకు వస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలికారు. శుక్రవారం పులాంగ్‌లో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు గజమాలతో సత్కరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు సైతం స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం నాయకులు మాణికేశ్వర్ రావు, తెలంగాణ శంకర్, మనోహర్‌రావు, శేఖర్‌రాజు, జీవన్‌రావు, మైనార్టీ నాయకులు తదితరులున్నారు.

సిరికొండలో కలిసిన మైనార్టీలు

సిరికొండ: తారిఖ్ అన్సారీని మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు గురువారం కలిసి సన్మానించారు. ఇందల్‌వాయి టోల్ ప్లాజా వద్ద అతడిని కలిసి ఘనంగా స్వాగతం పలికారు. పూలమాల, శాలువా కప్పి సన్మానం చేశారు.

కలెక్టర్‌కు ఆహ్వానం



నిజామాబాద్‌నాగారం: జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మనుమడి వివాహం సందర్భంగా గురువారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు దంపతులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. వివాహానికి రావాలని ఈ సందర్భంగా కోరారు.

తెయూ వీసీని బర్తరఫ్ చేయాలి

- బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్
- టీఎస్‌పీఎస్సీ సభ్యులు సుమిత్రానందన్‌కు వినతి పత్రం



వినతి పత్రం అందజేస్తున్న బీవీఎం నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీని అవినీతి, అక్రమాలకు అడ్డాగా మార్చిన వీసీ రవీందర్‌ను బర్తరఫ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యార్థి మోర్చా(బీవీఎం) రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు సుమిత్రానందన్‌ను కామారెడ్డిలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతి లేకుండా నోటిఫికేషన్ ఇవ్వకుండానే డబ్బుల కోసం వీసీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. 15 నెలలుగా వర్సిటీ పాలకమండలి(ఈసీ) సమావేశం నిర్వహించకుండా ఏకపక్ష నిర్ణయాలతో వీసీ తెలంగాణ యూనివర్సిటీ పేరు ప్రతిష్టలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీవీఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్, నాయకులు వంశీ, రవి పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నా స్థలాన్ని సందర్శించిన జాగృతి నేతలు



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జిల్లా జాగృతి నాయకులు

నిజామాబాద్‌నాగారం: మహిళా బిల్లు ప్రవేశ పెట్టాలని భారత జాగృతి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత నిర్వహించనున్న ధర్నా స్థలాన్ని గురువారం నిజామాబాద్ జిల్లా జాగృతి నాయకులు సందర్శించారు. జిల్లా అధ్యక్షులు అవంతి కుమార్ మాట్లాడుతూ.. మహిళల సాధికారత కోసం పార్లమెంటులో మహిళ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరమని విశ్వసించి కవిత ఈ ధర్నా చేస్తున్నారన్నారు. ఈ ధర్నాలో మహిళలతో పాటు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. రాష్ట్ర జాగృతి కార్యదర్శులు లక్ష్మి నారాయణ భరద్వాజ్, నరాల సుధాకర్, మనోజ్, సంగ్రాం సింగ్, రేహాన్ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

ముళ్లపొదల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



నడిపల్లి జీపీ ఎదురుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన ముళ్లపొదలు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని నడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ముళ్ల పొదలు ఏపుగా పెరిగాయి. ఈ ముళ్ల పొదల కొమ్మలు గాలికి వైర్లకు తగిలి తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు. నిత్యం గంటల తరబడి ఇక్కడే తిరుగాడే ట్రాన్స్‌కో సిబ్బంది ముళ్లపొదలను తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు:	ఫోన్ నంబర్ :
సాయిలు ,ట్రాన్స్‌కో ఏఈ	94408 11618

ఫారెస్టు ఉద్యోగులకు కంటి పరీక్షలు



డీఎఫ్‌వో వికాస్ మీనాకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు



హోన్నాజీపేట్‌లో..

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా ఫారెస్టు కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో వికాస్ మీనాతో పాటు 80 మందికి పైగా ఫారెస్టు ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుదర్శనం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, ఎఫ్ఆర్వో పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ధర్పల్లి: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భగవాన్ రెడ్డి సూచించారు. ధర్పల్లి మండలంలోని హోన్నాజిపేట్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. వైద్యాధికారి అరవింద్ పాల్గొన్నారు.

శ్మశానవాటికలో ముళ్లపొదల తొలగింపు



శ్మశానవాటికలో చదును చేస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి: ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం శ్మశానవాటిక లో ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు తొలగించారు. బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా ఎగుడుదిగుడుగా ఉన్న నేలను చదును చేశారు. మూడు రోజుల క్రితం శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ యువకులు పంచాయతీ కార్యదర్శిని కలిసి విన్నవించిన సంగతి తెలిసిందే. దీంతో శ్మశాన వాటికలో చర్యలకు ఉపక్రమించారు. నాలుగైదు రోజుల్లో నీటి సౌకర్యం కల్పిస్తామని కార్యదర్శి సునీల్ తెలిపారు.

వధూవరులకు ఆశీర్వాదం

సిరికొండ: మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు మండలంలో గురువారం పర్యటించారు. గడ్కోల్, తూంపల్లి గ్రామాల్లో వివాహ శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బండారి నరేష్, సంతోష్, ప్రవీణ్, గంగారాం, పీరునాయక్, రవి, దేవేందర్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,650	వెండి (కిలో)	67,854
22 క్యారెట్స్	52,214		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	25	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	12	25
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
బీర్నిసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	50	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	50	70
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– బలగం,1.30,7.30
సార్– 4.30,10.20

స్క్రీన్–2– 65–ఇంగ్లీష్–2డీ–10.50,1.45
4.40,10.40
ఆర్ఆర్ఆర్–(తెలుగు)–2డీ,7.00

స్క్రీన్–3– తు జూతి మే మక్కర్(హిందీ),10.25
1.30,4.35,7.40,10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– తు జూతి మే మక్కర్(హిందీ)
11.40,3.10 ,6.40,10.10

స్క్రీన్–2 – తు జూతి మే మక్కర్(హిందీ),
9.50,1.20,10.40
బలగం–4.50
సార్ –7.40

స్క్రీన్–3– సార్–1.05
టాక్సీ–4.05
బలగం–10.30

స్క్రీన్–4– సీఎస్ఐ సమతా–(తె),1.50
స్క్రీమ్–6(ఇంగ్లీష్)–4.40,9.40
65(ఇంగ్లీష్)–7.25

దేవి	సార్
నటరాజ్	65
లలితామహల్	ఆర్.ఆర్.ఆర్
విజయ్	బలగం